### అడ్డగుట్ట డివిజన్ పరిధిలో
## నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అడ్డగుట్ట, అక్టోబర్ 7 : ఆదివారం డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా అడ్డగుట్ట ప్రజల చిరకాల స్వప్నమైన 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆసుపత్రిని నిర్మించడం ద్వారా అడ్డగుట్ట, తుకారాంగేట్, శాంతినగర్, లాలాగూడ, మెట్టుగూడ, మారేడుపల్లితో పాటు తదితర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతాయని ఆమె పేర్కొన్నారు. ఉపసభాపతి పద్మారావు గౌడ్ సహకారంతో ఇప్పటికే కోట్ల రూపాయల వ్యయంతో డివిజన్‌లో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని ఆమె తెలిపారు. కావున ఆదివారం జరిగే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో పార్టీశ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# రూ. 1400 కోట్లతో అభివృద్ధి పనులు చేశాం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- మోండా డివిజన్ బండిమెట్‌లో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన


బండిమెట్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

మారేడ్‌పల్లి, అక్టోబర్ 7: స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ...వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తల సాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం మోండా డివిజన్ బండిమెట్‌లో రూ. 20.70 లక్షల నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. సనత్‌నగర్‌లో 9 సంవత్సరాల్లో నియోజకవర్గంలో రూ. 1400 కోట్లతో పలు అభివృద్ధి పనులను చేసినట్లు వివరించారు. ముఖ్యంగా మోండా డివిజన్‌లోని బస్తీ, కాలనీల్లో దీర్ఘకాలికంగా ఉన్న పలు సమస్యలకు పరిష్కారం చూపినట్లు తెలిపారు. ముఖ్యంగా నాలా ఆధునీకరణ పనులు, బీటీ రోడ్లు, సీసీ రోడ్డు, వీడీసీసీ రోడ్లు, పార్కుల అభివృద్ధి, పుట్‌పాత్‌ల మరమ్మతులు, డ్రైనేజీ, తాగునీటి నూతన పైప్‌లైన్‌ల ఏర్పాటు తదితర మౌలిక సదుపాయాలను ప్రజలకు కల్పించినట్లు వెల్లడించారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొంతం దీపిక, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, బీఆర్ఎస్ నాయకులు నాగేందర్ ( నాగులు) ఆకుల హరికృష్ణ, మహేశ్ యాదవ్, జయరాజ్, డీసీ శంకర్, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ సీజీఎం ప్రభు, డీజీఎం శశాంక్, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ క్రిష్టోఫర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 1-ADDITIONAL DISTRICT JUDGE AT NIZAMABAD.
I.A. No. 716/2023
IN
I.A. No.2340/2023
IN
O.S. No. 21/2022
Between: Vemula Chinna Narasaiah ...Petitioner/Plaintiff
AND
M/S. Vishaka Real Estates & 161 Others. ...Respondents/Defendants
To.
D-155 Gaddam Venkat Mallikarjun Reddy, S/o. Venkat Srinivas Reddy, Age: About 50 Years, Occ: Business, R/o. Flat No. 201, Sai Sanjana Apartments, Srilaxmi Nagar Colony, Icrisat Phase-II, Hamsapet Road, Manovikas Nagar, Hyderabad.
That the above named PETITIONER had filed petition I.A No.2340/2022 in the suit bearing number **'O.S.No.21/2022'** by including you as the necessary party to the suit,for which several times NOTICES were sent to you through court and RP but returned un-served.
Now the case is posted **on 16/10/2023 at 10:30 A.M.** for your appearance. You are hereby required to appear before the court either in person or through a pleader, failing which the matter will be decided in your absence.
**// By Order of the court //**
**THAKKALLA PAVAN REDDY, ADVOCATE ARMOOR, Cell + 91 9000094748**

### ముదిరాజ్ సభను విజయవంతం చేయాలి

సికింద్రాబాద్, అక్టోబర్ 7: ముదిరాజ్ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని సికింద్రాబాద్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పోల్ సంజీవిముదిరాజ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి ముదిరాజ్ ఆత్మగౌరవ సభ జరుగుతుందన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ నుంచి పెద్ద ఎత్తున ముదిరాజ్‌లు తరలి రావాలని కోరారు. నియోజకవర్గంలోని ఐదు డివిజన్‌లు అడ్డగుట్ట, సీతాఫల్‌మండి, తార్నాక, మెట్టుగూడ, బౌద్ధనగర్‌ల నుంచి సుమారుగా 5000 వేల మంది వరకు తరలి రావాలని కోరారు.

### రోడ్డు పనులు పూర్తి చేయాలి

అంబర్‌పేట, అక్టోబర్ 7: బాగ్‌అంబర్‌పేట డివిజన్ బుర్జుగల్లీలో రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని డివిజన్ కార్పొరేటర్ పద్మావెంకటరెడ్డి అన్నారు. శనివారం ఆమె వర్క్ ఇన్‌స్పెక్టర్ రవితో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యతతో మంచిగా రోడ్డు నిర్మాణం జరగాలని సంబంధిత కాంట్రాక్టర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ కు చెప్పారు.

## జాగ్రత్తగా ఎన్నికల విధులు నిర్వహించాలి



వివిధ విభాగాల అధికారులతో సమావేశమైన ఈఆర్‌వో సుధాంశ్

సికింద్రాబాద్,అక్టోబర్7: అత్యంత జాగ్రత్తగా ఎన్నికల విధులు నిర్వహించాలని సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్,నియోజకవర్గ ఈఆర్‌వె సుధాంశ్ అన్ని విభాగాల అధికారులకు సూచించారు. సికింద్రాబాద్ నియోజకవర్గం సెక్టోరల్ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గం ఈఆర్‌వో, సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుధాంశ్ నేతృత్వంలో చిలకలగూడ ఏసీపీ జైపాల్‌రెడ్డి సెక్టోరల్ అధికారులకు పలు రకాల సూచనలు చేశారు. నియోజకవర్గం పరిధిలో సున్నితమైన ,సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రతి సెక్టార్ల వారీగా జాగ్రత్తగా పరిశీలించి వివరాలు నమోదు చేయాలని వివరించారు.గతంలో ఎటు వంటి నేరాలు జరిగిన సందర్భాలు ఉన్నా వాటి వివరాలు సంక్షిప్తంగా తెలపాలని సూచనలు చేశారు. ఓటింగ్ ప్రకియకు ప్రధానంగా సెక్టోరల్ పాత్ర అత్యంత కీలకమని తెలిపారు.సెక్టోరల్ అధికారులు అత్యంత పకడ్బందీగా ఎన్నికల విధులు కొనసాగిస్తే అంతే సున్నితంగా ఎన్నికల పక్రియ పూర్తవుతుందని గుర్తు చేశారు.ఓటర్లకు ఇబ్బందులు తలెత్తిన పరిస్థితులు గతంలో ఎక్కడైనా ఉన్నాయా..లేదా.. అనే విషయాలు పరిశీలించుకోవాలని సూచించారు. పోలింగ్ స్టేషన్లల బిల్డింగ్‌లలో సదుపాయాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు ,పోలీసు విభాగం సీఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.

### పిల్లల్లో సృజనాత్మకను పెంపొందించడమే లక్ష్యం


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బాలల సంక్షేమ సంఘం చైర్మన్ రాజారెడ్డి, ప్రముఖులు

అడ్డగుట్ట, అక్టోబర్ 7 : మెట్టుగూడ విజయపురి కాలనీలోని మర్రి కృష్ణారెడ్డి హాల్‌లో నిర్వహించిన తపాశ్ సొసైటీ ఫర్ ఏ స్మైల్ ప్రథమ వార్షికోత్సవం ఎంతో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా దివ్యాంగజన్ బాలబాలికలు, యువతీయువకులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆహుతులను అలరించాయి. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఐఏఎస్ అధికారి సామ్యూల్ ఆనంద్‌కుమార్, జాతీయ దివ్యాంగజన్ హక్కుల నేత పిటి వికాస్ శర్మ బహుమతులను అందజేశారు. అనంతరం తపాశ్ సొసైటీ ఫర్ ఏ స్మైల్ వ్యవస్థాపక అధ్యక్షుడు భావన, డైరెక్టర్ నాగేంద్ర మాట్లాడుతూ... మానసికంగా ఎదుగుదల లేని బాలబాలికల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించడం, భవిష్యత్‌లో వారు తోటి పిల్లలతో సమానంగా జీవనం కొనసాగించే దిశగా తమ సంస్థ కృషి చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి గ్యాస్ ఏజెన్సీస్ సీఈవో అశోక్‌కుమార్, తెలంగాణ వడ్డెర కో ఆపరేటివ్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బాల చారీ, ఉమెన్ అండ్ విజన్ కౌన్సిల్ ఫర్ ఎంటర్ ప్రీమియర్ షిప్ వ్యవస్థాపకులు తోట ప్రవీణ, హార్టికల్చర్, సెరికల్చర్ వికారబాద్ అధికారి దోనేపూడి చక్రపాణి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బాలల సంక్షేమ సంఘం చైర్ పర్సన్ రాజారెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF THE 1-ADDITIONAL DISTRICT JUDGE AT NIZAMABAD.
I.A. No. 717/2023
IN
I.A. No.2341/2023
IN
O.S. No. 21/2022
Between: Vemula Chinna Narasaiah ...Petitioner/Plaintiff
AND
M/S. Vishaka Real Estates & 161 Others. ...Respondents/Defendants
To.
D-155 Gaddam Venkat Mallikarjun Reddy, S/o. Venkat Srinivas Reddy, Age: About 50 Years, Occ: Business, R/o. Flat No. 201, Sai Sanjana Apartments, Srilaxmi Nagar Colony, Icrisat Phase-II, Hamsapet Road, Manovikas Nagar, Hyderabad.
That the above named PETITIONER had filed petition I.A No.2341/2022 in the suit bearing number **'O.S.No.21/2022'** by including you as the necessary party to the suit,for which several times **NOTICES** were sent to you through court and RP but returned un-served.
Now the case is posted **on 16/10/2023 at 10:30 A.M.** for your appearance. You are hereby required to appear before the court either in person or through a pleader, failing which the matter will be decided in your absence.
**// By Order of the court //**
**THAKKALLA PAVAN REDDY, ADVOCATE ARMOOR, Cell + 91 9000094748**

## ఆడబిడ్డలకు చీరలు.. సీఎం కేసీఆర్ కానుక


మహిళలకు చీరలను అందజేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి

కంటోన్మెంట్, అక్టోబర్ 7: రాష్ట్రంలోని ఆడబిడ్డలందరూ సంతోషంగా ఉండాలని, ప్రతీ ఏడాది దసరా కానుకగా అందించే బతుకమ్మ చీరెలను కులమతాలకు అతీతంగా సీఎం కేసీఆర్ అందిస్తున్నారని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత అన్నారు. శనివారం బోయిన్‌పల్లిలోని సంజీవయ్య నగర్‌లో బతుకమ్మ చీరలను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డితో కలిసి లాస్యనందిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లాస్యనందిత మాట్లాడుతూ దసరా పండగకు పుట్టింటి సారెగా సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరలను అందజేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో సంబురంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలను దీవించి వారు పండుగను ఆనందంగా జరుపుకోవాలనే లక్ష్యంతో చీరెలను అందించే కార్యక్రమానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. అన్ని మతాలను, కులాలను సమానంగా చూస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. రంజాన్‌కు ముస్లింలకు, క్రిస్మస్ పండుగకు క్రైస్తవులకు దుస్తులు అందించి మానవత్వమున్న ప్రభుత్వం అని నిరూపించుకుందని తెలిపారు. ప్రతి మహిళలకు చీరెను అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు నివేదితతో పాటు స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి


శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ ఆలంపూర్ నుంచి చేస్తున్న పాదయాత్రకు మద్దతుగా ఓయూ నుంచి విద్యార్థులు తరలివెళ్లారు.
–ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 7:

IN THE COURT OF THE 1-ADDITIONAL DISTRICT JUDGE AT NIZAMABAD.
I.A. No.714/2023
IN
O.S. No. 21/2022
Between: Vemula Chinna Narasaiah ...Petitioner/Plaintiff
AND
M/S. Vishaka Real Estates & 161 Others. ...Respondents/Defendants
To.
D-155 Gaddam Venkat Mallikarjun Reddy, S/O. Venkat Srinivas Reddy, Age: About 50 Years, Occ: Business, R/o. Flat No. 201, Sai Sanjana Apartments, Srilaxmi Nagar Colony, Icrisat Phase-II, Hamsapet Road, Manovikas Nagar, Hyderabad.
That the above named plaintiff had filed the suit bearing number **'O.S. No.21/2022'** by including you as the necessary party to the suit,for which several times **SUMMONS** were sent to you through court and RP but returned un-served.
Now the case is posted **on 16/10/2023 at 10:30 A.M.** for your appearance. You are hereby required to appear before the court either in person or through a pleader, failing which the matter will be decided in your absence.
**// By Order of the court //**
**THAKKALLA PAVAN REDDY, ADVOCATE ARMOOR, Cell + 91 9000094748**